క్లుప్తంగా

108లో సుఖ ప్రసవం


పంగులూరు 108లో సుఖ ప్రసవం అయిన గర్భిణి

జె.పంగులూరు: మండల పరిధిలోని ముప్పవరం గ్రామానికి చెందిన కె. సుకన్య అనే గర్భిణి 108 బుధవారం సుఖ ప్రసవం అయింది. ముప్పవరం హుటాహుటిన ముప్పవరం వెళ్ళి గర్భిణినిని 108లో ఎక్కించి అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు బయలు దేరారు. మార్గ మధ్యంలో నొప్పులు ఎక్కువ కావడంతో 108 లోనే సుఖ ప్రసవం చేసి అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తల్లి, బిడ్డ క్షేమమే అని సిబ్బంది తెలిపారు. ఈఎంటీ అమోస్, పైలెట్ దేవేంద్రను పలువురు అభినందించారు.

పచ్చిరొట్ట విత్తనాలు సద్వినియోగం చేసుకోండి


కుంకలమర్రులో విత్తనాలు పంపిణీ చేస్తున్న వీహెచ్ఏ భవాని

కారంచేడు: సాగుకు ముందు చేలల్లో పచ్చిరొట్ట ఎరువులను సాగు చేసుకోవాల్సి ఉందని, ప్రభుత్వం 50 శాతం రాయితీపై అందిస్తున్నట్లు వ్యవసాయాధికారి సుధీర్‌బాబు అన్నారు. బుధవారం కారంచేడులో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. అలాగే మండంలలోని అన్ని గ్రామాల ఆర్‌బీకే వద్ద రైతులకు అవసరమైన పిల్లిపెసర, జీలుగ, జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వీహెచ్ఏ భవానీ, రైతులు పాల్గొన్నారు.

దిశ యాప్‌పై స్పెషల్ డ్రైవ్


దిశాయాప్‌పై అవగాహన కల్పిస్తున్న మహిళా పోలీసులు

బల్లికురవ: ఆపద సమయంలో మహిళలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిశ యాప్‌ను ప్రతి ఒక్కరు డౌన్ లోడ్ చేసుకోవాలని బల్లికురవ పోలీస్‌స్టేషన్ ఏఎస్సై సి.బాలకృష్ణ తెలిపారు. బుధ, గురువారాల్లో స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు తెలిపారు. బల్లికురవ, వేమవరం, మల్లాయపాలెం, వైదన జంక్షన్‌లలో సచివాలయ మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బందిచే నాలుగు టీమ్‌లుగా దిశాయాప్‌పై అవగాహన పెంచుతున్నట్లు వివరించారు.

వేటపాలెం: దిశయాప్ మహిళలకు రక్షగా ఉంటుందని ఎస్సై జి. సురేష్ పేర్కొన్నారు. మండల పరిధిలో వివిధ ప్రాంతాల్లో దిశయాప్ పై మెగా డ్రైవ్ బుధవారం నిర్వహించారు. దాదాపు 300 మందితో దిశ యాప్‌ను వారి సెల్‌ఫోన్‌ల్లో ఇన్‌స్టాల్ చేయించారు. సచివాలయ మహిళా పోలీస్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.


దిశపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై సురేష్

పాఠశాల బస్సులను ఫిట్‌నెస్ చేయించాలి


ఫిట్‌నెస్ పరిశీలిస్తున్న అంకమ్మరావు

బల్లికురవ: పాఠశాలలకు విద్యార్థులను తీసుకెళ్లే బస్సులకు ఫిట్‌నెస్ చేయించుకోవాలని ఫిట్‌నెస్ లేకుండా నడిపితే సీజ్ చేస్తామని బాపట్ల మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ బి. అంకమ్మరావు హెచ్చరించారు. బుధవారం బల్లికురవ, మార్టూరు మండలాల్లో పలు వాహనాలను ఆయన తనిఖీ చేశారు. ఫిట్‌నెజ్ లేకుండా తిరుగుతున్న వాహనాలతోపాటు ట్యాక్స్‌లు చెల్లించకుండా తిరుగుతున్న లారీలకు రూ. 70 వేలు వరకు పెనాల్టీ విధించారు. వాహనదారులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన ట్యాక్స్‌లు సకాలంలో చెల్లిస్తున్న ధ్రువీకరణ పత్రాలు వాహనంలో ఉంచుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్‌తో ఫిట్‌నెస్ చేయించుకోవాలని అంకమ్మరావు అన్నారు.

నేడు పదో తరగతి టాపర్‌కు సత్కారం

వేటపాలెం: మండల పరిధిలోని పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లా స్థాయిలో ప్రథమ, రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంక్ సాధించిన దంతం విష్ణు ప్రియకి గురువారం చీరాల్లో మెరిట్ సర్టిఫికెట్‌తో పాటు రూ.15 వేలు నగదు అందిస్తారని హెచ్ఎం పి. వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. 17న జిల్లా స్థాయిలో బాపట్లలో రూ. 30 వేల నగదు, మెడల్ బహూకరించనున్నట్లు తెలిపారు.

కార్యకర్తలకు అందుబాటులో ఉంటా!

● పర్చూరులో వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభించిన ఆమంచి


పర్చూరులో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఆమంచి కృష్ణమోహన్

పర్చూరు (చినగంజాం): కార్యకర్తలకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేందుకే పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. బుధవారం మండలంలోని చెంచు కాలనీ వద్ద నూతనంగా నిర్మాణం చేసిన వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వేద పండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పర్చూరు నియోజక వర్గంలో నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు నూతన కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. కార్యకర్తలు ఎల్లప్పుడు తమ సమస్యలను సంకోచించకుండా తన దృష్టికి తీసుకొని రావాలని తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, యద్దనపూడి జెడ్పీటీసీ చుండి లక్ష్మీనారాయణమ్మ, తులసి నాగమణి, పర్చూరు మండల పార్టీ కన్వీనర్ కటారి అప్పారావు, కారంచేడు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, తోకల కృష్ణమోహన్, కుక్కపల్లి నాగేశ్వరరావు, జిల్లా వక్ఫ్ బోర్డు కార్యదర్శి గడ్డం


దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను అందిస్తున్న ఇన్‌చార్జ్ కృష్ణమోహన్

మస్తాన్‌వలి, ముప్పాళ్ళ రాఘవ, మల్లా శ్రీనివాసరావు, గాదె సురేష్,లంకా శివ, ఎర్రాకుల తిరుమలేశ్వరరావు, ఆకుల హేమంత్, కోట శ్రీనివాసరావు, కొల్లా శ్రీహరి, కోమట్ల శివరామరెడ్డి, మండల కన్వీనర్‌లు, సచివాలయ కన్వీనర్‌లు పాల్గొన్నారు.

మూడు చక్రాల వాహనాలు అందజేత

పర్చూరు (చినగంజాం): ప్రభుత్వం దివ్యాంగులకు ఉచితంగా అందజేస్తున్న మూడు చక్రాల మోటారు వాహనాలను పర్చూరులోని పలువురు దివ్యాంగులకు నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అందజేశారు. బుధవారం పర్చూరు వైఎస్సార్‌సీపీ నూతన కార్యాలయంలో వైఎస్సార్ సీపీ జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు చల్లా రామయ్యతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో వాహనాలను అందించారు. పర్చూరులో త్వరలో వైఎస్సార్‌సీపీ దివ్యాంగుల విభాగంతో కలిసి భారీ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు.

దివ్యాంగులకు మోటారు వాహనాల పంపిణీ


మేదరమెట్లలో జగనన్న విద్యాకానుక అందిస్తున్న బాచిన కృష్ణ చైతన్య

అద్దంకి: దివ్యాంగులకు మోటారు ట్రై సైకిళ్ల ఒక వరమని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లాలో బుధవారం 10 మంది దివ్యాంగులకు మూడు చక్రాల ఆటోలను ఉంచితంగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు ఎవరిపై ఆధారపడకుండా


అద్దంకి: ట్రై సైకిళ్లు అందజేస్తున్న చైతన్య

తమ పనులు తాము చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మూడు చక్రాల వాహనాలను ఉచితంగా పంపిణీ చేసిందని చెప్పారు. కాకాని రాధాకృష్ణమూర్తి, జ్యోతి హనుమంతరావు, భువనేశ్వరి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ దేశు పద్మేశ్ పాల్గొన్నారు.

విద్యా కానుక కిట్లు సద్వినియోగం చేసుకోండి

మేదరమెట్ల: పేద విద్యార్థులు జగన్న విద్యాకానుక కిట్లు సద్వినియోగం చేసుకోవాలని బాచిన కృష్ణచైతన్య అన్నారు. మేదరమెట్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను బుధవారం పంపిణీ చేశారు. బూట్లు, బ్యాగ్స్, సాక్సులు, వంటి పలు రకాల వస్తువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎంపీడీవో సురేష్ బాబు, ఎంఈవో పున్నయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన కల్పించాలి


మాట్లాడుతున్న ఏఈ కాశీవిశ్వనాథ్

వేటపాలెం: గ్రామాల్లో రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ పథకాలపై అవగాహన కల్పించాలని మండల వ్యవసాయ అధికారి ఐ. కాశీవిశ్వనాథ్ తెలిపారు. మండల పరిధిలోని చల్లారెడ్డి పాలెం-2 రైతు భరోసా కేంద్రంలో ఆర్‌బీకే సిబ్బందికి బుధవారం శిక్షణ నిర్వ హించారు. ఏఓ మాట్లాడుతూ మట్టి నమూనా పరీక్షల గురించిన మొబైల్ అప్లికేషన్ ఎస్‌హెచ్‌సీ గురించి వివరించారు. రైతు భరోసా కేంద్రం తరఫున గ్రామంలో ఏర్పాటు చేసిన సీహెచ్‌సీ వివరాలను వైఎస్సార్ యంత్ర సేవ మొబైల్ అప్లికేషన్‌లో నమోదు చేయడం గురించి వివరించారు. పీఎం కిసాన్ ఈకేవైసీ చేయించుకోని రైతులను సంప్రదించి పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు భరోసా 2023-24 కి సంబంధించి వివిధ కారణాల వల్ల తిరస్క రించిన రైతుల వివరాలు వీఏఏల లాగిన్‌కి వచ్చి ఉన్నాయని తెలిపారు. అటువంటి రైతులను సంప్రదించి ఆధార్, ఎన్‌పీసీఐని తిరిగి యాక్టివేట్ చేయించాలని సూచించారు. 2023 ఖరీఫ్‌కు సంబంధించి యాక్షన్ ప్లాన్‌లో భాగంగా వైఎస్సార్ పొలంబడి నిర్వహణ, రైతులకు అవసరమైన విత్తనాలు, సబ్సిడీలపై పచ్చిరొట్ట ఎరువుల విత్తనాల పంపిణీ, ఎరువులు గురించి రైతులకు వివరించాలని తెలిపారు.

దిశ యాప్‌పై అవగాహన


దిశయాప్‌పై మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ నాయబ్ రసూల్

ఇంకొల్లు (చినగంజాం): ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు దిశ యాప్ మెగా డ్రైవ్ కార్యక్రమంలో బాగంగా ఇంకొల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు దిశ యాప్‌పై అవగాహన కల్పించినట్లు ఎస్ఐ ఎస్‌కే నాయబ్ రసూల్ తెలిపారు. 700మంది దిశ యాప్ డౌన్ లోడ్ చేయించినట్లు ఆయన తెలిపారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం


మేదరమెట్లలో మాట్లాడుతున్న డాక్టర్ చిట్టిబాబు


అద్దంకి: అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

అద్దంకి: రక్తదానం ప్రాణదానంతో సమానమని సీఐ రోశయ్య అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా బుధవారం ఎయిడ్స్ నియంత్రణ మండలి హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీఐ రోశయ్య మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేయడం వల్ల వారి ప్రాణాలు నిలబడతాయని చెప్పారు. రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వలు పెరిగే విధంగా ప్రజలంతా ముందకు వచ్చి రక్తదానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రక్తదానం చేసి మరో వ్యక్తికి ప్రాణదానం చేసిన వారు అవుతారని చెప్పారు. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుంచి వైద్యాధికారులు, సిబ్బందితో పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెల్ప్ సంస్థ ప్రాజెక్టు బీవీ సాగర్, డాక్టర్ లోహిత, డాక్టర్ శరత్‌కుమార్, సీటీసీ కౌన్సిలర్ రమేశ్, ఓబుల్‌రెడ్డి, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

మేదరమెట్ల: ఆరోగ్యంగా ఉన్న వారు ప్రతి ఆరు మాసాలకు ఒకసారి రక్తదానం చేయడం మంచిదని యర్రం చినపోలిరెడ్డి ప్రభుత్వం వైద్యశాల డాక్టర్ చిట్టిబాబు అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి హెల్ప్ స్వచ్ఛంద సంస్థ సభ్యులతో కలిసి బుధవారం ర్యాలీ నిర్వహించారు. మేనేజర్ మహేష్, హెచ్‌వోడీ బ్రహ్మానందం, ఆసుపత్రి సిబ్బంది, హెల్ప్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

పూర్వ ప్రాథమిక విద్యకు పునాది ‘జన భాగీ దారీ’


కారంచేడులో జన భాగీ దారీ ర్యాలీ చేస్తున్న తల్లులు, సిబ్బంది


వేటపాలెంలో మాట్లాడుతున్న సూపర్ వైజర్ పుష్పవల్లి


యద్దనపూడి: ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు, చిన్నారులు

కారంచేడు: పూర్వ ప్రాథమిక విద్యకు పునాదిగా ‘ జగ భాగీ దారీ’ కార్యక్రమాన్ని ప్రారంభించామని ఐసీడీఎస్ కారంచేడు సెక్టార్ సూపర్‌వైజర్ హిమబిందు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కారంచేడులో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీలో పాల్గొని చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడారు. 6వ సంవత్సరం నుంచి బాహ్య ప్రపంచానికి పరిచయం అవ్వడానికి చిన్నారులను సన్నద్ధం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రభుత్వ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అనిత, పద్మ, రాధ, మహిళా పోలీస్‌లు, తల్లులు, చిన్నారులు ర్యాలీలో పాల్గొన్నారు.

వేటపాలెం: చిన్నారుల సంపూర్ణ వికాసమే జన భాగీ దారీ ఉద్దేశం అని ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఎస్. పుష్పవల్లి అన్నారు. అక్కాయిపాలెం పంచాయతీ సిద్దర్ కాలనీలో బుధవారం మాట్లాడారు. దేశాయిపేట పంచాయతీలో సూపర్‌వైజర్ లీలావతి మాట్లాడారు.

యద్దనపూడి: అంగన్ వాడీ కేంద్రాల్లో బుధవారం జన భాగీ దారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వి. రేణుక హాజరయ్యారు. యద్దనపూడి మెయిన్, వడ్డెర కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో కార్యకర్తలు హేమలత, దేవరాణి, విజయ, సూపర్ వైజర్ సుజాత, కార్యకర్తలు టి. రమాదేవి, జి. తులసి, పి. భూలక్ష్మి, ఎనం అనూరాధ, భాగ్యమ్మ పాల్గొన్నారు.


దేశాయిపేటలో సూపర్‌వైజర్ లీలావతి


పర్చూరు : ర్యాలీలో అంగన్ వాడీ కార్యకర్తలు

పర్చూరు (చినగంజాం): మండలంలోని చెరుకూరు సెక్టారు పరిధిలో బుధవారం జన భాగీ దారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ విద్య, ఆటపాటల విద్య బాలల భవిష్యత్‌కు భాగస్వామ్యం అని తెలియజేసే కార్యక్రమంలో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్ వైజర్ రాధ, కార్యకర్తలు కె. పద్మ, ఆయా షమీ పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో సుభిక్షంగా దేశ ప్రజలు

చీరాల రూరల్: ప్రపంచ దేశాలు అతలాకుతలం అవుతుంటే మన ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వ పాలనలో దేశ ప్రజలు సుభిక్షంగా ఉంటున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు దుష్యంత్ కుమార్ గౌతమ్ అన్నారు. కరోనా మహమ్మారి ప్రపంచ దేశాలను అతలాకుతలం చేస్తున్న సమయంలో ఉచితంగా వ్యాక్సిన్‌లు వేయించి ప్రపంచ దేశాలకు కూడా ఉచితంగా వ్యాక్సిన్‌లు అందించి పెద్దన్న పాత్ర పోషించామని చెప్పారు. బాపట్ల జిల్లా సీనియర్ కార్యకర్తల సమావేశం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముప్పల వెంకట రమణారావు అధ్యక్షతన బుధవారం స్థానిక బాపనమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించగా ఆయన మాట్లాడారు. ఆత్మ నిర్భర భారత్ పేరుతో 80 కోట్ల మంది దేశ ప్రజలకు ఆహార పదార్థాలు అందించినట్లు చెప్పారు. మహిళల ఆత్మాభిమానం కాపాడేందుకు 11 కోట్లు మరుగుదొడ్లు కట్టించామని.. 10 కోట్ల మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్‌లు ఇచ్చామని, 70 కోట్ల మంది ప్రజలకు ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా 5 లక్షల వరకు కార్పొరేట్ వైద్యం చేయించినట్లు చెప్పారు. అలానే 11 కోట్ల మంచినీటి కనెక్షన్‌లు ఇచ్చినట్లు చెప్పారు. బాపట్ల పార్లమెంట్ కన్వీనర్ బండారుపల్లి హేమంత్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు వాకాటి నారాయణ రెడ్డి, దారా సాంబయ్య, జిల్లా ఇన్‌చార్జ్ అడ్డూరి శ్రీరాం, రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

చీరాల అర్బన్: గడియార స్తంభం వద్ద గల వీర రాఘవస్వామిని దుష్యంత్ కుమార్ గౌతమ్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. దేవస్థాన ఈఓ జి.వి.ఎల్ కుమార్ స్వాగతం పలకగా అర్చకులు దిట్టకవి వాసుదేవాచార్యులు వేద ఆశీర్వచనంతో శేషవస్త్రాన్ని సమర్పించారు.

ఏపీ ఈఏపీసెట్ ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు


జె.పంగులూరు: విద్యార్థికి స్వీట్ తినిపిస్తున్న తల్లిదండ్రులు


తమ్మవరపు అమూల్య


అజయ్‌కుమార్


అక్షయ కార్తీక్


పుష్పశ్రీ

జె.పంగులూరు: ఏపీ ఈఏపీసెట్ ఫలితాల్లో మండల పరిధిలోని అలవలపాడు గ్రామానికి చెందిన వేల్పుల లక్ష్మీశివరాం 505 ర్యాంక్ సాధించాడు. ఇంటర్ విజయవాడలోని శస్త్ర జూనియర్ కళాశాలలో చదివి 969 మార్కులు సాధించాడు. విద్యార్థిని తల్లిదండ్రులు కోటేశ్వరావు, నాగకళ్యాణి అభినందించారు.

మేదరమెట్ల: ఏపీ ఈఏపీసెట్ పరీక్షల్లో కొరిశపాడు మండలంలోని బొడ్డువానిపాలెం గ్రామానికి చెందిన తమ్మవరపు అమూల్య 662 మార్కులు సాధించింది. పలువురు అభినందించారు.

ఎంసెట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించిన అజయ్ కుమార్

బల్లికురవ: వ్యవసాయ కుటుంబంలో జన్మించి కష్టపడి చదవటంతో బల్లికురవ మండలంలోని గుంటుపల్లి గ్రామానికి చెందిన వరసా అజయ్ కుమార్ ఎంసెట్‌లో 602 ర్యాంకు సాధించారు. బుధవారం ప్రకటించిన ఈ ఫలితాలతో గ్రామ, మండలస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు అజయ్‌కుమార్‌ను అభినందించారు. విజయవాడ శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్మీడియేట్ పూర్తిచేసి మే నెలలో ఎంసెట్ ప్రవేశ పరీక్షలకు హజరయ్యారు. మెయిన్స్‌లో 2166 ర్యాంకు ఈడబ్ల్యూఎస్‌లో 232 వ ర్యాంకు సాధించినట్లు అజయ్ కుమార్ తెలిపారు.

ద్రోణాదుల విద్యార్థికి 142వ ర్యాంకు

మార్టూరు: రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలైన ఏపీ ఈఏపీ సెట్ ఫలితాల్లో ఇంజినీరింగ్ విభాగంలో ద్రోణాదుల గ్రామానికి చెందిన రేపూడి అక్షయ్ కార్తీక్ 142 వ ర్యాంక్ కైవసం చేసుకున్నాడు. ద్రోణాదుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకునిగా పనిచేసే రేపూరి శ్రీనివాసరావు కుమారుడు. తెలంగాణా ఈఏపీ సెట్‌లో 140 ర్యాంకు సాధించటం విశేషం.

అద్దంకి రూరల్: అద్దంకి మండలానికి చెందిన విద్యార్థులు విశేష ప్రతిభను కనబర్చారు. అద్దంకి పట్టణానికి విద్యానగర్‌కు చెందిన నిడమానూరి దుర్గాప్రసాద్ 154వ ర్యాంకు, అద్దంకి కలవకూరు రోడ్డులో నివాసం ఉంటున్న చెన్నబోయిన జయచంద్ర 186 వ ర్యాంకు, పట్టణంలోని పోతురాజు గండికి చెందిన చిగురుపాటి శృతికి 567 వ ర్యాంకు, బలిజ పాలేనికి చెందిన పోలిశెట్టి శ్రీకాంత్ 802 వ ర్యాంకు, కుంకుపాడుకి చెందిన వల్లభనేని నాగ అరవింద్‌బాబు 852వ ర్యాంకు సాధించారు.

పర్చూరు (చినగంజాం): గ్రామానికి చెందిన రామదాసు పుష్పశ్రీ 637వ ర్యాంకు సాధించింది. గతంలో ఆక్స్‌ఫర్డ్‌లో విద్యనభ్యసించి 10కి 10 గ్రేడులు సాధించింది. నీట్ ఫలితాల్లో కూడా 553 ర్యాంకు సాధించింది.

మూడు టిప్పర్ల స్వాధీనం

చినగంజాం: అనుమతులు లేకుండా గ్రావెల్ తరలిస్తున్న మూడు టిప్పర్లను బుధవారం పట్టుకున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. కడవకుదురు గ్రామంలో బుధవారం మధ్యాహ్నం అనుమతులు లేకుండా గ్రావెల్ తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

మేదరమెట్ల ఈవోగా శ్రీనివాసరావు


అభినందిస్తున్న సర్పంచ్ బొనిగల ఎలిశమ్మ

మేదరమెట్ల: మండలంలోని మేదరమెట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శిగా జె.శ్రీనివాసరావును కలెక్టర్ నిమించినట్లు ఈవో బుధవారం తెలిపారు. గతంలో ఈవోగా ఉన్న లక్ష్మీకాంత్ బదిలీ కావడంతో మేదరమెట్ల పంచాయతీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీనివాసరావుకు ఈవోగా పదోన్నతి కల్పించారు. సర్పంచ్ బొనిగల ఎలిశమ్మ అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

మార్టూరు: జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడ్డారు. చిలకలూరి పేట మండలం మురికిపూడి గ్రామానికి చెందిన స్నేహితులు నాగ గోపి, శ్రీ హరి బొల్లాపల్లి టోల్ ప్లాజా నుంచి ద్విచక్రవాహనంపై స్వగ్రామం వెళుతూ స్థానిక కూరగాయల మార్కెట్ సమీపంలో వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోయారు. నాగ గోపిని చిలకలూరిపేట తరలించారు.

పర్చూరు (చినగంజాం): మండలంలోని చెరుకూరు సెక్టారు పరిధిలో బుధవారం జన భాగీ దారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ విద్య, ఆటపాటల విద్య బాలల భవిష్యత్‌కు భాగస్వామ్యం అని తెలియజేసే కార్యక్రమంలో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్ వైజర్ రాధ, కార్యకర్తలు కె. పద్మ, ఆయా షమీ పాల్గొన్నారు.

విద్యా కానుక కిట్ల పంపిణీ


అద్దంకి: విద్యా కానుక కిట్లు అందజేస్తున్న సర్పంచ్

అద్దంకి రూరల్: మండలంలోని చినకొత్తపల్లి ఎంపీపీ స్కూల్‌లో బుధవారం సర్పంచ్ గుజ్జుల మల్లిక విద్యా దీవెన కిట్లు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు పీబీ అరుణ, గ్రామ సచివాలయ వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ బి. రమాదేవి, విద్యా కమిటీ చైర్మన్ దాసరి రజిని, వైస్ చైర్మన్ వెన్నుపూస కరిమిరెడ్డి పాల్గొన్నారు.